అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 196 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 25 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు: 10 వెల: రూ. 6/-

# మాటల యుద్ధం?




సీఎం రేవంత్ రైతులను మోసం చేయడమే కాదు.. దైవ ద్రోహానికి కూడా పాల్పడ్డాడని హరీష్ మండిపడ్డారు. పాప పరిహారం కోసం ఆలయాల యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు రుణమాఫీ జరిగే వరకు తమ పోరాటం ఆగదని హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆలయాన్ని నీటితో శుద్ధి చేసిన కాంగ్రెస్ నేతలు..యాదాద్రి ఆలయంలో బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడం వివాదంగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం మాడవీధుల్లో హరీష్ రావు.. పాప పరిహార సంకల్ప ప్రమాణం చేసిన ప్రాంతం, ఆలయ పరిసరాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేశారు.

- మళ్లీ హీటెక్కిన రుణమాఫీ పాలిటిక్స్
- ముదురుతున్న రుణమాఫీ వివాదం
- అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- సంపూర్ణ రుణమాఫీ కాలేదంటున్న బీఆర్ఎస్
- సాంకేతిక కారణాలు చూపుతున్న కాంగ్రెస్
- యాదాద్రి కేంద్రంగా వేడెక్కిన రాష్ట్ర రాజకీయాలు

**హైదరాబాద్, ఆగస్టు 24,** తెలంగాణలో రుణమాఫీ అమలుపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. చాలామంది రైతులకు మాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి మాఫీ కాలేదని.. అర్హులందరికీ మాఫీ జరుగుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రుణమాఫీ పాలిటిక్స్ హీటెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ వివాదంలోకి దేవుళ్లను లాగుతున్నారా.. అంటే హరీష్ రావు

మిగతా 2లో

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

- భారీ పోలీస్ భద్రత మధ్య కూల్చివేత
- తమిడికుంట చెరువు కబ్జా చేశారని హైడ్రాకు ఫిర్యాదులు
- 3 ఎకరాల్లో నిర్మించిన ఎన్.కన్వెన్షన్



2

తెలంగాణలో వణుకుపుట్టిస్తున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేస్తోంది. భారీ బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ చేపడుతోంది. తెల్లవారు జామునే జంబో మెషిన్‌లతో వచ్చి కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. భారీ పోలీసులు బందోబస్తు మధ్యలో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది.

# నాకు ఒక్క నోటీస్ ఇవ్వలేదు

- నాకు ఒక్క నోటీస్ ఇవ్వకుండా కూల్చేశారు
- కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా చర్యలు
- న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం
- సిని హీరో అక్కినేని నాగార్జున



2

## దాశరథి రంగాచార్యకు
# చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానం

నివాళులర్పించిన సీఎం రేవంత్



2

# హైదరాబాద్‌లో మారని హోటల్స్...

- విస్తృతంగా తనిఖీలు
- హోటళ్లను చూసి అవాక్కు అయిన అధికారులు
- నిబంధనలు పాటించని యాజమాన్యాలు
- నాసిరకం పదర్థాలు వినియోగిస్తున్నట్లు గుర్తింపు




**హైదరాబాద్, ఆగస్టు 24,** తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు హైదరాబాద్‌లోని పలు హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజాగా.. ఆరాంఘర్‌లోని గోల్డెన్ పేర్స్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆ హోటల్‌లోని పరిస్థితిని చూసి ఫుడ్ సేఫ్టీ అధికారులు అవాక్కయ్యారు. ఎఫ్‌బీవో రాష్ట్ర లైసెన్స్‌కు బదులుగా.. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో ఈ హోటల్‌ను నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఫెస్ట్ కంట్రోల్ రికార్డులు, ఫుడ్ హ్యాండ్లర్‌ల మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవని గుర్తించారు. హోటల్‌లోని కిచెన్, వంట సామాగ్రి నిల్వ చేసే గదులను అధికారులు పరిశీలించారు. ఈ హోటల్‌లో వంటగది కిటికీలు తీసి ఉంచారు. దీంతో బయట దుమ్ము అంతా వంటల్లో పడుతోంది. వంటగది అంతా ఈగలు, దోమలే కనిపించాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. రిఫ్రిజిరేటర్ లోపల పచ్చి మటన్ ముక్కలు ఉన్నాయని.. మాంసం అత్యంత అపరిశుభ్రమైన స్థితిలో ఉన్నట్లు గుర్తించినట్టు వెల్లడించారు. గడువు ముగిసిన పాల ప్యాకెట్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. స్టోర్ ఏరియాలో లేబుల్ లేని నెయ్యి ప్యాకెట్లు ఉన్నాయి. నాన్ వెజ్ స్టార్టర్స్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను ఉపయోగిస్తున్నట్లు

మిగతా 2లో

## అనురాగ్ వర్సిటీపై
# చర్యలొద్దు

- చట్టం ప్రకారమే వ్యవహరించాలి
- హైడ్రాకు తేల్చి చెప్పిన రాష్ట్ర హైకోర్టు



అనురాగ్ వర్సిటీపై చర్యలొద్దు మేడ్చల్ మలాజిగిరి జిల్లా కొర్రేముల (వెంకటాపూర్) గ్రామం, నాదం చెరు వు సమీపంలో అనురాగ్ యూనివర్సిటీ ఆక్రమణలు ఉన్నాయని చెప్పి చట్ట వ్యతిరేకంగా చర్యలు తీసుకోరాదని హైడ్రాకు హైకోర్టు తేల్చి చెప్పింది.

2

## ఐకాన్ బ్రిడ్జి నిర్మాణ
# ప్రక్రియ వేగవంతం చేయండి

కేంద్రమంత్రిని కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు



2

కృష్ణానదిపై సోమశిల సంగమేశ్వర మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## హైదరాబాద్‌లో మారని హోటల్స్...

అధికారులు అనుమానిస్తున్నారు. ఈ హోటల్‌లో పనిచేసే సిబ్బంది హెయిర్ క్యాప్‌లు, అప్రాన్‌లు లేకుండా పని చేస్తున్నారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుంటామని స్పష్టం చేశారు.ఆరాంఘర్ ఏరియాలోనే ఇతర హోటళ్లలోనూ అధికారులు తనిఖీలు చేశారు. వాటిల్లోనూ నిబంధనలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. కేవలం హోటళ్లే కాకుండా.. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల క్యాంటీన్లలోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ నాసిరకం పధార్థాలు వినియోగిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో ఎలాంటి సమస్యలున్నా.. 91001 05795 నంబర్‌కు ఫోనే చేసి ఫిర్యాదు చేయొచ్చని వివరించారు.

## నాకు ఒక్క నోటీస్ ఇవ్వకుండా కూల్చేశారు:

హైదరాబాద్: ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే.

## దాశరథి రంగాచార్యకు చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానం

హైదరాబాద్: సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా ఆ బహుభాషా కోవిదుడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి గారు దాశరథి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొనడమే కాకుండా నాటి పరిస్థితులపై అనేక రచనలతో దాశరథి రంగాచార్య గారు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. వేదాలను తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మక చర్యలతో దాశరథి రంగాచార్య చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

## అనురాగ్ వర్సిటీపై చర్యలొద్దు

హైదరాబాద్, ఆగస్టు 24 : మేడ్చల్ మలాజిగిరి జిల్లా, కొర్రేముల (వెంకటాపూర్) గ్రామం, నాదం చెరు వు సమీపంలో అనురాగ్ యూనివర్సిటీ ఆక్రమణలు ఉన్నాయని చెప్పి చట్ట వ్యతిరేకంగా చర్యలు తీసుకోరాదని హైడ్రాకు హైకోర్టు తేల్చి చెప్పింది. ఏ విధమైన చర్యలు చేపట్టాలన్నా చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఆక్రమణలపై అభియోగాలు ఉంటే వాటిని నిర్ధారణ వ్యవహారంపై హైడ్రా చట్ట నిబంధనలకు అనుగుణంగా నోటీసులు జారీ చేయాల్సిందేనని ఉత్తర్వులు జారీచేసింది. అక్రమణలు ఉన్నట్లయితే వాటి తొలగింపును చట్టప్రకారం చేపట్టాలని పేర్కొంది. వెంకటాపూర్ గ్రామ సర్వే నం.813 నాదం చెరువు బఫర్ జోన్‌లో ఏమైనా నిర్మాణాలు ఉన్నట్టయితే వాటి విషయంలో చట్ట ప్రకారం వ్యవహరించాలని స్పష్టం చేసింది. అధికారులు తమ హకుల్లో జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, అ నురాగ్ యూనివర్సిటీ, నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ శనివారం అత్యవసరం గా లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశా యి. వీటిపై శనివారం రాత్రి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ వినోద్‌కుమార్ విచారణ జరిపారు. యూనివర్సిటీతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుటుంబానికి ప్రమేయం ఉన్నదని చెప్పి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఎలాంటి చర్యలు చేపట్టకముందే పిటిషనర్ ఆందోళనతో కోర్టుకు వచ్చారని చెప్పారు.

## మాటల యుద్ధం

టెంపుల్ టూర్ అందుకే అంటోంది కాంగ్రెస్.రాష్ట్ర రాజకీయాలన్నీ రుణమాఫీ కేంద్రంగానే సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రుణమాఫీ అయిందని కాంగ్రెస్, కాలేదని బీఆర్ఎస్ నేతలు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. 49వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని, డిసెంబర్ నెలలో చెప్పిన రేవంత్ సర్కార్.. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరి ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు.. కేబినెట్‌లో నిర్ణయించిన 31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో 26వేల కోట్లకు కుదించారని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని, 17వేల కోట్లను మాఫీ చేశామని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని మండిపడుతున్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పారని, ప్రజలకు ఆ పాపం చుట్టుకోకుండా మాజీ మంత్రి హరీష్‌రావు ఆలయాల యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా యాదాద్రి ఆలయానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుచరులతో కలిసి హరీష్ రావు వచ్చారు. ఆలయ తూర్పు రాజగోపురం ఎదుట మాడవీధుల్లో ఓ పూజారితో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేశారు. తర్వాత ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రానికి కీడు లేకుండా చేయాలని పూజలు చేశామని చెప్పారు. “స్వామీ? ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు” అని వేడుకున్నాని అన్నారు. సీఎం రేవంత్ రైతులను మోసం చేయడమే కాదు.. దైవ ద్రోహానికి కూడా పాల్పడ్డాడని హరీష్ మండిపడ్డారు. పాప పరిహారం కోసం ఆలయాల యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు రుణమాఫీ జరిగే వరకు తమ పోరాటం ఆగదని హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆలయాన్ని నీటితో శుద్ధి చేసిన కాంగ్రెస్ నేతలు..యాదాద్రి ఆలయంలో బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడం వివాదంగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం మాడవీధుల్లో హరీష్ రావు.. పాప పరిహార సంకల్ప ప్రమాణం చేసిన ప్రాంతం, ఆలయ పరిసరాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేశారు. బీఆర్ఎస్ నేతలు పరిహార సంకల్పం చేసి కొండను అపవిత్రం చేశారని.. మాడ వీధుల్లో చీపుర్లు పట్టి ఊడ్చి నీటితో శుద్ధి చేశారు. యాదాద్రి కొండపై బీఆర్ఎస్ నేతలు పాప పరిహార సంకల్పం చేయడం, కాంగ్రెస్ నేతలు నీటితో శుద్ధి చేయడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి.బీఆర్ఎస్ నేతలు యాదగిరిగుట్ట ఆలయాన్ని అపవిత్రం చేశారని, దేవుడి సన్నిధిలో రాజకీయాలు మాట్లాడి హరీష్ రావు ఆలయానికి మైల పట్టించాడని కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రైతులను పట్టించుకోని బీఆర్ఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. తెలంగాణలోనే పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో.. రాజకీయాలు చేస్తే సహించం. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు..” అని ప్రభుత్వ విప్ “బీర్ల ఐలయ్య బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు ఆలయ మాడ వీధుల్లో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేయడంపై ఆలయ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులతో మాడవీధుల్లో పూజలు చేయడంపై దేవస్థానం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమతి లేని ప్రదేశంలో బిఆర్ఎస్ నేతలు బయటి పూజారులతో మాడవీధుల్లో పూజలు చేశారంటూ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు.సెక్షన్ 7 రిలీజియస్ యాక్ట్ 1988 ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఆలయ ఈవో ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరిగుట్ట పోలీసులు హరీష్ రావు తోపాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గుర్తుతెలియని పూజారితోపాటు మరో నలుగురిపై యాదగిరిగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల ఆలయ పవిత్రతకు భంగం కలుగుతుందని ఆలయ ఈవో భాస్కరరావు చెబుతున్నారు.రుణమాఫీ వివాదంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

హైదరాబాద్, ఆగస్టు 24, తెలంగాణలో వణుకుపుట్టిస్తున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేస్తోంది. భారీ బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ చేపడుతోంది. తెల్లవారు జామునే జంబో మెషిన్‌లతో వచ్చి కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. భారీ పోలీసులు బందోబస్తు మధ్యలో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది. తిమ్మిడి కుంటకు సంబంధించిన బఫర్‌లో ఎన్ కన్వెన్షన్ కట్టారని అనేక ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేస్తోంది.. అయితే గతంలో హాట్ టాపిక్‌గా మారిన ఎన్ కన్వెన్షన్( నాగ్ కన్వెన్షన్ హాల్) వివాదం మరోసారి తెర మీదకు వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో ఈ కట్టడం అక్రమంగా జరిగిందని.. చెరువు భూమిని కబ్జా చేసి కట్టారనే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా హైడ్రా అక్రమ కట్టడాలపై విరుచుకు పడుతుండటంతో.. తమడికుంట చెరువును కబ్జా చేసి.. ఎన్ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు జనం కోసం సంస్థ ప్రతినిధి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో తమడికుంట చెరువులోని 3.30 ఎకరాల స్థలంలో ఎన్ కన్వెన్షన్ కబ్జా చేసి కన్వెన్షన్ హాల్ నిర్మించారని.. ఈ అక్రమ కట్టడాలపై హైడ్రా చర్యలు తీసుకుని.. తమడికుంట చెరువుకు పూర్వవైభవం తీసుకురావాలని.. తన ఫిర్యాదులో రాసుకొచ్చారు. దీంతో డాక్యుమెంట్స్ పరిశీలించి.. ఆక్రమించిన స్థలాల్లో కట్టిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణాన్ని కూల్చి వేశారు. హైదరాబాద్‌లోని మాధాపూర్‌లో ఉందీ ఎన్ కన్వెన్షన్ హాల్. ఇది సినిమా నటుడు నాగార్జునకు చెందింది. చెరువును కబ్జా చేసి దీన్ని నిర్మించారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా మూడు ఎకరాలను తుమ్మిడి కుంట చెరువు కబ్జా ఈ సెంటర్ నిర్మించారని గతంలో చాలా మంది పోరాటాలు కూడా చేశారు. అయితే ఇన్నాళ్లకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

# ఐకాన్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

మహబూబ్‌నగర్ : కృష్ణానదిపై సోమశిల సంగమేశ్వర మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణానదిపై రూ 1,082.56 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఐకానిక్ తీగల వంతెన నిర్మాణ ప్రక్రియ వివిధ కారణాల వల్ల గత రెండేళ్లుగా పెండింగ్‌తో ఉందని, నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీని కోరారు. ఈ వంతెన నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ, దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70 80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉందని, గంటన్నర ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని, అంతేకాకుండా ప్రయాణీకులు పడవ ప్రమాదాల బారిన పడకుండా, సురక్షిత ప్రయాణానికి దోహదపడుతుందని వివరించారు. చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమల అడవి, ఎత్తైన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన తెలంగాణ వైపున లలితా సోమేశ్వర



ఆలయం, ఆంధ్రప్రదేశ్ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని గడ్కరీకి విన్నవించారు. దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అవసరమైన ప్రక్రియలన్నింటిని పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు అలంపూర్ ఎక్స్ రోడ్ నుండి నల్గొండ వరకు 203.5 కి.మీ రోడ్డు అలంపూర్, జట్రోల్, పెంట్లపల్లి, కొల్లాపూర్, లింగాల్, అచ్చంపేట, హాజీపూర్, డిండి, దేవరకొండ మల్లేపల్లి మార్గం ద్వారా కృష్ణానది మీద 1.5 కి.మీ ప్రదాన వంతెనను కలిగి ఉండే రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని గడ్కరీని కోరారు.ఈ రహదారి నిర్మాణం వల్ల పరిశ్రమలు, వ్యవసాయ వృద్ధి మార్కెటింగ్ సులభతరం అవుతుందని, రాకపోకలు మెరుగుపడి దూరం భారం తగ్గడంతో పాటు వైద్య సౌకర్యాలు మరింత చేరువ అవుతాయని, ముఖ్యంగా ఈ ప్రాంత గిరిజనులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. వీటన్నింటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్ ఆధ్వర్యంలో

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ బహుళ అష్టమి రోజున కృష్ణుడు జన్మించాడు. చెడుపై మంచిని సాధించే చిహ్నంగా దుష్టశిక్షణ, శిష్టరక్షణకై వెలసిన కృష్ణావతార దినాన్ని కృష్ణాష్టమిగా జరుపుకుంటున్నాము. శనివారం ముందస్తు వేడుకలు ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్ జరుపుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీనిలో బాగంగా దాదాపు 50 మంది పైగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేష ధారణలో వచ్చారు. వారి అభినయంతో, సాంస్కృతిక కార్యక్రమాలతో సభాసదస్యులను, తల్లిదండ్రులను ఆకర్షించారు. ముద్దులొలికే కృష్ణుని పాటలతో పాఠశాల ఆవరణ సందడి చేసింది. కరస్పాండెంట్ గౌరవనీయులు ఎండి షేర్ అలీ మాట్లాడతూ, విద్యార్థులంతా మత సామరస్యం కలిగి ఉండాలని అన్ని పండుగలు అందరూ కలసి జరుపుకోవాలనీ నేటి బాలలే రేపటి పౌరులు జాతి సమైక్యత దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని పండుగలకు సంబంధించిన కార్యక్రమాలను పాఠశాల్లో నిర్వహిస్తామని అన్నారు. అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించి, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

**పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన**

**అక్షర విజేత గజ్వేల్ :**జగదేవపూర్ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మండల కేంద్రం లోని ది మాస్టర్ మైండ్ హై స్కూల్ లో శనివారం కృష్ణిని జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలుఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. పాఠశాలకు చెందిన 100మంది విద్యార్థినీవిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. మంచి వేషధారణలతో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పీ, కిరణ్ కుమార్ రెడ్డి,పాఠశాల ప్రధానోధ్యాయులు ప్రవీణ్ కుమార్,నర్సింలు, ఉపాధ్యాయ బృధం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# బాల బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవదికార సంస్థ చైర్మన్ యువ రాజా గారి ఆద్వర్యంలో శనివారం జైనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో బాల బాలికలకు నూతన చట్టాలపై , బాల్య వివాహాలపై, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ యువరాజ్ మాట్లాడుతూబాల బాలికలకు గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించడం జరిగింది బాలబాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు నష్టాలు గురించి తెలియజేశారు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ లీగల్ ఏడ్ కౌన్సిల్ అంజలీదేవి జై నూరు సిఐ ఏలుపుల రమేష్ ఎస్సై




డొలకాసి సాగర్ అంజనీ దేవి కళాశాల అధ్యపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**



**అక్షర విజేత వడ్డేపల్లి**జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండల కేంద్రంలో కృష్ణాటమి వేడుకలు శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ లో కృష్ణుని జన్మదినం సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక,రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.పాఠశాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,పాఠశాల ప్రధానోధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, కుటుంబ సభ్యులతో శనివారం రోజున



యుక్తంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టెంపుల్ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ శాస్త్రోత్తంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న మున్సిఫ్ మెజిస్ట్రేట్ టి ప్రవళిక



**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవస్థానము దర్శనార్థం ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన మొదటి అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ టి ప్రవళిక కుటుంబ సమేతంగా శనివారం రోజు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ శ్రీరాములు టెంపుల్ ఇన్స్పెక్టర్ సిద్దయ్య ఉన్నారు

## ర్టీసీ రాష్ట్ర ఉత్తమ డ్రైవర్‌గా అవార్డు అందుకున్న వెంకట్ రెడ్డి




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన టిమ్ డ్రైవర్ వడ్డేపల్లి వెంకట్ రెడ్డి వి.వి రెడ్డి రాష్ట్ర ఉత్తమ డ్రైవర్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రూ.51వేలు అందుకున్నట్లు డీఎం తల్లాడ రమేష్ బాబు శనివారం తెలిపారు. అదే విధంగా ప్రైవేట్ హైర్ బస్సు డ్రైవర్ ఆర్.నెహ్రు రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్తో అవార్డు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా డీఎం, డిపో ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

**నల్గొండ**నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం తుమ్మడనీ లో ప్రమాదం జరిగింది. ఓ రైతు పొలం దున్నుతుండగా.. ప్రమాదశాత్తు ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ గోలి శోభన్ బాబు మృతిచెందాడు. దీంతో, గ్రామంలోని ప్రోక్లైన్ సహాయంతో ట్రాక్టర్ ను పక్కకు తొలగించి.. బురదలో కూరుకుపోయిన శోభన్ బాబు మృతదేహాన్ని అతి కష్టం మీద బైటకు లాగారు గ్రామస్తులు. మృతదేహాన్ని చూసి.. మృతుడి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తు కన్నీటి పర్యంతం అయ్యారు.

అక్షర విజేత

# గ్రామాల్లో సమస్యలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ నియోజకవర్గంలోని నేరడుగొమ్ము, దేవరకొండ, డిండి మండలాల పరిధిలో



ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాల, గ్రామాల పారిశుద్ధ్యంపై శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలతో కలిసి సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా, గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# ఎస్సై ను సన్మానించిన ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల నూతన ఎస్సైగా విక్రం భూపల్లి ను మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ నాయకులు సన్మానించారు. మోర్తాడ్ ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు అర్షద్, అజ్మత్, మొన్నమ మన్నాబాయ్, సాయి, గంగన్న లు నూతన ఎస్సై విక్రం భూపాలిని పూలమాలలు వేసి, శాలువలు కప్పి అభినందనలు తెలియజేశారు.

# ఆందోళన కి తరలి వెళ్లిన బద్దం వాడ సంఘం రైతులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ బద్దం వాడ సంఘ సభ్యులు ఐక్య కార్యాచరణ రైతు కమిటీ పిలుపుమేరకు శనివారం మోర్తాడ్ నుండి ఆర్మూర్ కు తరలి వెళ్లి ఆర్మూర్ లో జరిగిన ధర్నా, ఆందోళన కార్యక్రమంలో పాల్గొని విజయవంతంకు కృషి చేశారు.

# పెన్ గంగా ఒడ్డున మృతదేహం లభ్యం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**కొమురం భీం జిల్లా సిర్పూర్ టి మండలం పారిగాం గ్రామానికి సమీపంలోని



పెన్ గంగా నది ఒడ్డున శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది దీంతో స్థానికులు సిర్పూర్ పోలీసులకు సమాచారం అందించారు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఆర్మూర్ లో జరిగిన రైతు ధర్నా

**అక్షర విజేత, మోర్తాడ్ :** ఆర్మూర్ మండల కేంద్రానికి చెందిన వివిధ రైతు సంఘాల రైతులు ఐక్య కార్య చరణ రైతు కమిటీ పిలుపు మేరకు ఆర్మూర్ లోని రైతులు శనివారం జరిగిన రైతుల ధర్నా, నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం కు కృషి చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ రైతులు మాట్లాడుతూ ఆర్మూర్ కు చెందిన ఆరు కుల సంఘాల రైతుల కుల పెద్దలు, సంఘ సభ్యులు సమితిగా గ్రామీణ బ్యాంక్ వద్ద రైతు మహా ధర్నాకు మద్దతు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతు భరోసా అందిస్తామని హామీనిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని ఆర్మూర్ రైతులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి 9 నెలలు కావస్తున్న ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయడం లేదని, రైతు భరోసా అందించడం లేదని వారు



ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తే, గతంలో రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు కుప్పకూలిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఆర్మూర్ రైతులు హెచ్చరించారు.

# కోదాడ పట్టణంలో పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలి.

## బిజెపి నాయకులు జిల్లా జనార్ధన్.

**అక్షరవిజేత కోదాడ.** పట్టణంలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు జిల్ల జనార్దన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వార్డులలో దోమలతో ప్రజలకు విష జ్వరాలు, అనేక అంటూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఖాళీ స్థలాలలో డ్రైనేజీలలో దోమలు చేరి వాటి వల్ల ప్రజల అనారోగ్యాలకు గురవుతున్నారని బిజెపి పట్టణ నాయకులు జిల్ల జనార్ధన్ అన్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ,అధికారులు చొరవ తీసుకొని అంటువ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రజలు అనారోగ్యంతో పాటు వేల డబ్బులు హాస్పిటలకు వెచ్చించి తమ నిండు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఏ వార్డు పరిశీలించిన డ్రైనేజీలు, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని పిచ్చి మొక్కలతో మురుగు గుంటలతో దోమలు స్థావరాలు ఏర్పరచుకొని డెంగు లాంటి భయంకరమైన విష జ్వరాలు వస్తున్నాయని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు వారు తెలిపారు .మున్సిపల్



సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు తొలగించి దోమల మందు పిచికారి చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చూడాలని వారు కోరారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే బిజెపి పార్టీ ప్రజల తరపున మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాస్ ,మునగాల శ్రీనివాస్ ,మల్లెబోయిన వెంకటేష్ బాబు యాదవ్, స్వామి నాగేశ్వరరావు, సంపెట భాగ్యరాజు, చలం వెంకటేష్, కుదుమూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు పాలకుర్తి రవి

**అక్షర విజేత.అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లిమండలం.ఎస్సిసెల్అధ్యక్షులు పాలకుర్తి.రవి మాట్లాడుతూ, ఉమ్మడిఖమ్మం జిల్లా లోని బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది.లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మాని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని గుర్తించాలి. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారు. గత మీ ప్రభుత్వం లో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా.మీరు లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకు ల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నాయకత్వములో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము. అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకు లలో జమ చేసినారు.ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంద. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ



జరుగుతుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగింది 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగింది.ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలేదు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మిగిలిన అర్హులు అయినా రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుంది. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని అన్ని బ్యాంకు లను ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని.బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుంది. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరుతున్నాము.కొంత మంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు ఏందుకు మాట్లాడలేదో తెలపాలి. అని అన్నారు,

# అయ్యప్ప స్వామి గుడి భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

**అక్షర విజేత వడ్డేపల్లి**జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ లో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు 18 సెంట్లు స్థలం దాతగా ఇచ్చినటువంటి సూర్య ప్రకాష్ ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ విజయుడు,మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,యుగంధర్,కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతుల మహా ధర్నా

-షరతులు లేని రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

-రైతు భరోసా వెంటనే అమలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతన్నలు

-పోలీసుల ఆంక్షలు బేఖాతార్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ డివిజన్ పరిధిలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలో గల రైతులు ఆర్మూర్ రైతు ఐక్య కార్యకరణ కమిటీ వేదిక పిలుపులో భాగంగా శనివారం మామిడిపల్లి చౌరస్తా జాతీయ రహదారిపై జరిగిన రైతు మహాధర్నా, రైతుల రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహాధర్నకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజీరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, రైతు సంఘాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి ఏకకాలంలో ఎలాంటి షరతులు లేని 2లక్షల రుణమాఫీ, 7500 రూపాయల చొప్పున రైతు భరోసా అందిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏకకాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేయడం లేదని, పలు నిబంధనలు విధించడం రైతులను మోసం చేసారని అన్నారు. పోలీసులు రైతుల మహా ధర్నాకు మామిడి పల్లిలోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అనుమతి ఇవ్వడం జరిగింది. పోలీసుల అనుమతిని సైతం రైతులు పట్టించుకోకుండా ధర్నాకు హాజరయ్యారు. తమకు ఎన్నికల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి అందించాలని, మహా ధర్నాలో రైతులు నినాదాలు చేస్తూ తమ నిరసనలను ప్రభుత్వానికి తెలియజేశారు. ఐక్య కార్యాచరణ రైతు నాయకుల పిలుపు మేరకు అన్ని గ్రామాలలోని ప్రజాసంఘాలు, రైతు సంఘాలు మహా ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసి మరోసారి ఆర్మూర్ గడ్డ రైతుల ఉద్యమాలకు అడ్డ అంటూ రైతుల సత్తా చూపించారు. రైతులు రాస్తారోకో చేయడం వల్ల పోలీసులు జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను దారి మళ్లించి, వాహనాలు వెళ్లే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. గతంలో ఆర్మూర్ నియోజకవర్గంలో ఎర్రజోన్నలకు మద్దత్తు ప్రకటించాలని ధర్నా నిర్వహించారో అదేవిధంగా శనివారం రైతు రుణమాఫీ కోసం రైతులు కదం తొక్కారు.

సెప్టెంబర్ 15 వరకు డెడ్ లైన్...పూర్తి స్థాయిలో రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీని అములు చేయాలని రైతులు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ మెరకు సెప్టెంబర్ 15 వరకు డెడ్ లైన్ విధించారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా రైతు నాయకులు పేర్కొన్నారు.

# రుణమాఫీ చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

-ఆర్మూర్ రైతు నిరసన దీక్ష సక్సెస్

-సెప్టెంబర్ 15లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్



**అక్షర విజేత, మోర్తాడ్ :** ఆర్మూర్ లో ప్రారంభమైన రైతు నిరసనగా సెప్టెంబర్ 15లోగా బేషరతుగా రుణమాఫీ చేయకుంటే, అసెంబ్లీ ముట్టడి వరకు వెళ్తుందని రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్మూర్ లో తలపెట్టిన చలో ఆర్మూర్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నిరసన స్థలం కిక్కిరిసిపోయింది. పోలీసుల ఆంక్షల మధ్యలో రైతులు చేపట్టిన నిరసన ధర్నా విజయవంతమైంది. శాంతియుత నిరసన ద్వారా తమ ఆగ్రహాన్ని వెళ్ళబుచ్చిన రైతన్నలు రోడ్డెక్కి పరిస్థితి రానివ్వద్దని ప్రభుత్వాన్ని కోరారు. రైతు నిరసనకు దీక్షకు సంఘీభావం తెలిపేందుకు బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లు నిరసన స్థలానికి తరలివచ్చారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ షరతులు విధించకుండ రైతు రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు జాతీయ రహదారిపై వెళ్లి నిరసన తెలుపకుండా సిపి కల్మేశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు పోలీసులు మోహరించారు. సెప్టెంబర్ 15 లోపు రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయకపోతే భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు వివరించారు. మొత్తానికి శాంతియూత నిరసన తెలిపేందుకు రైతులు చేపట్టిన నిరసన దీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తి కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇచ్చిన మాట మేరకు పోలీసులు విధించిన ఆంక్షలు దృష్టిలో పెట్టుకొని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన మాట మేరకు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన నిస్సన దీక్ష మధ్యాహ్నం రెండు గంటలకు పూర్తయింది. ఐక్య కార్యచరణ కమిటీ నాయకుల పిలుపుమేరకు ఆర్మూర్లో జరిగిన రైతుల మహా ధర్నా, రాస్తారోకో, నిరసన, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో, ప్రశాంతంగా రైతులఐక్య కార్యాచరణ నాయకుల పిలుపు మేరకు ఆర్మూర్ డివిజన్లోని మూడు నియోజకవర్గాల రైతులు, అన్ని గ్రామాల రైతులుమహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చేయడమే కాకుండ, మరోసారి ఉద్యమాలు రైతులు చేపట్టకుండ, రోడ్డు ఎక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసి, ప్రశాంతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధశాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# హలో ముదిరాజ్

# చలో సిద్దిపేట

కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ప్రతిష్ట

పిలిస్తే కాదు తెలిస్తే రావాలి

**అక్షర విజేత గజ్వేల్** సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఆదివారం కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించనున్నట్లు కొరివి కృష్ణ స్వామి గజ్వేల్ నియోజకవర్గం కోరివి కృష్ణ స్వామి యూత్ అధ్యక్షులు రిప్పల స్వామిఅన్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ఉన్న ముదిరాజ్ లు మరియు కుల సంఘాలు ,ముదిరాజ్ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషు లు మీడియా మిత్రులు పోలీసులు లాయర్లు బీసీ ఎస్సీ ఎస్టీ సబ్ బండ వర్గాలు విచ్చేసి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గజ్వేల్ నియోజకవర్గం లోనీ మార్కూక్ మండలకొరివీ కృష్ణ స్వామి అధ్యక్షుడు చింతకాయల శ్రీనివాస్ మరియుమర్కుక్ మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడు కుంట సత్యం యువజన నాయకులు చింతకాయల స్వామి ముదిరాజ్ సీనియర్ సేవా సంఘం సభ్యులు పిట్ల ఆంజనేయులు పాల్గొని జరగబోయే విగ్రహ ప్రతిష్టకు ముదిరాజ్ లు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది.




# త్వరలో కాగజ్ నగర్ లో మాస్టర్ ప్లాన్...?

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్



అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య శనివారం తెలిపారు మాస్టర్ ప్లాన్ అమలు కోసం గతంలో ఢిల్లీకి చెందిన ఓ బృందం పట్టణంలో సర్వేలు చేసిందన్నారు సర్వేపై ఢిల్లీ బృందం అందజేసిన నివేదికలను ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు అధికారుల నుంచి ఆదేశాలు రాగానే మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామన్నారు

# రైతుల నిరసన దీక్ష సక్సెస్



**అక్షర విజేత, మోర్తాడ్ :** ఆర్మూర్ డివిజన్ లోని మామిడిపల్లి చౌరస్తా వద్ద రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ, ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఆర్మూరు పట్టణంలో రైతు ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తలపెట్టిన రైతు నిరసన దీక్ష ప్రారంభమైంది. ఆర్మూర్, బాల్కొండ,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు చెందిన వేలాది మంది రైతులు తరలివచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, ఇచ్చిన హమిలను నేరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని వివరించారు. ఆర్మూర్ పట్టణంలో సెయింట్ పాల్ హైస్కూల్ ఎదుటి నుండి జాతీయ రహదారి వరకు రైతులతో కిక్కిరిసి పోయింది. నిరసన వ్యక్తం చేయడానికి తరలివచ్చిన రైతులను ఉద్దేశించి రైతు నాయకులు మాట్లాడుతున్నారు. నిరసన దీక్ష స్థలానికి ఆయా పార్టీల నేతలు సంఘిభావం తెలిపారు.

# కృష్ణవేణి హైస్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణీ హైస్కూలులో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాధ గోపికమ్మల వివిధ సాంస్కృతిక వేషధారణలతో అలరించడం జరిగింది ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యతని విద్యార్థులకి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంభరాజ్,మేడి శంబయ్యగౌడ్ మరియు ఉపాధ్యయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందిలి



అక్షర విజేత

# ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో మందు తాగినట్లు నిరూపణ అయితే శిక్ష తప్పదు సీఐ అశోక్ రెడ్డి**



**అక్షర విజేత అశ్వాపురం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్లో సీ.ఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సి.ఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్ కట్టాలని, రోడ్ ట్యాక్స్ చెల్లించాలని, లైసెన్స్ ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోరాదని, వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపడం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అనన్య కుటుంబానికి నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చూడాలి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : జిల్లా కేంద్రంలోని ఇటీవల కురిసిన భారీ వర్షానికి వర్ని రోడ్ లో గల నాలాలో పడి అనన్య (2) మృతి పట్ల అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అయితే వారి కుటుంబ పరిస్థితిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు వివరించగా, చలించిపోయిన మాజీ ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ కు వినతి పత్రాలు అందజేయాలని ఆదేశించగా శనివారం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. త్వరలోనే అనన్య కుటుంబ సభ్యులకు న్యాయం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్ప రాజు, కార్యదర్శి ఎనగందుల మురళి, కార్పొరేటర్ విక్రమ్ గౌడ్, పోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ ఖిల్లా గళం వినిపించిన రచయిత కవులు

**అక్షర విజేత, మోర్తాడ్** : కామారెడ్డి జిల్లా దోమకొండలో రాష్ట్ర పురావస్తూ శాఖ తెలంగాణ యూనివర్సిటీ దక్షణ ప్రాంగణం క్యాంపస్ భిక్కనూర్ ఆధ్వర్యంలో శనివారం దోమకొండ సంస్థానంలో ఒకరోజు సెమినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఏం.యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లకొంద, దోమకొండకు ఉన్న సంబంధం అక్కడి కట్టడాలు, బాల్కొండ ఇక్కడి కట్టడాలు చరిత్ర, సంప్రదాయాలు ఉన్నాయన్నారు. బాల్కొండ కు చెందిన అల్లకొండ ఉద్భావం ఐదు ఆలయాలకు ప్రసిద్ధి చరిత్ర కలిగి ఉందని రచయిత కవులు బిఆర్ నర్సింగ్ రావు వివరించారు. కానీ దోమకొండలో ఉన్న కట్టడాలు, బాల్కొండ ఖిల్లాలో శిధిలా వస్థలో ఉన్నాయని, నేడు ఖిల్లా భూములు భూకబ్జా దారుల కబంధహస్తాల్లో చిక్కుకుని ఉన్నాయని, భూముల్ని రక్షించుకునే బాధ్యత బాల్కొండ ప్రజలకు శ్రద్ధ లేదన్నారు. ఏది ఏమైనా నాకెంటీ అనే ధోరణిలో బాల్కొండ వాసులు ఉన్నారని,భవిష్యత్తులో చరిత్ర ఆధారాలు, కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాల్కొండ పై వ్రాసిన "బాల్కొండ ఖీ షన్ హై"



పాటను పాడి సభికుల ప్రసంశలు పొందారు.దోమకొండ సంస్థానంలో నర్సింగరావు తో పాటు, పవన్ కుమార్ సంస్థానంలో ఉన్న పూర్వపు కట్టడాలు దోమకొండ కోట చుట్టు ఉన్న కందకాలకు ఫినిషింగ్ చేసి, కందకాలు అగుపించే విధంగా ఉండడం విశేషం.ఆ రోజుల్లో రాజులు ఉపయోగించిన పరికరాలు భవంతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ సుల్తానీయ, తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, దక్షణ ప్రాంగణం క్యా%శీ%పస్ భిక్కనూర్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, దోమకొండ సంస్థానం మేనేజింగ్ డైరెక్టర్ బాబ్జీ, పలువురు సెమినార్ లో పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : నగరంలోని బిసి బాలబాలికల సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కారించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుండి వివిధ జిల్లాల నుండి పేద విద్యార్థులు తమ చదువుల నిమిత్తమై నిజామాబాద్ జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుందని తెలిపారు. కానీ విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ప్రభుత్వ హాస్టల్లు లేకపోవడం, ఉన్న హాస్టల్లో మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా నగరంలో కేవలం బాలురకు మూడు బాలికలకు మూడు చొప్పున ప్రభుత్వ హాస్టల్లు ఉండడం బాధాకరమన్నారు. కాబట్టి విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా హాస్టల్లో వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. నాందేవాడ, మిర్చి కాంపౌండ్ బాలుర వసతి గృహం కూలిపోయే స్థితిలో ఉందని, విద్యార్థులు ప్రాణాలు అరచేతుల పెట్టుకుని ఉంటున్నారని తెలిపారు. వెంటనే బీసీ బాల బాలికల వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా కోరారు. అదేవిధంగా విద్యార్థులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాల్సిందిగా, మౌలిక సదుపాయాలు



కల్పించాల్సిందిగా కోరారు. హాస్టల్ వసతి కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి ఇవ్వాల్సిందిగా కోరారు. కళాశాలలకు సమీపంలో ఉండే విధంగా నూతన భవనాలు నిర్మించాల్సిందిగా కోరారు. పెండింగ్ లో ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాల అద్దే భవనాల బిల్లులను, విద్యార్థుల మెస్ కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వారానికి ఒక్కసారైనా జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిందిగా కోరారు. సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలన్నింటిని పరిష్కరించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారిణి కలసిన పి.డి.ఎస్.యు నాయకులు నసీర్, సంతోష్, శన్ను వర్మ, నికిత, దివ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయుల వినతి...

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో.. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ముఖ్యంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు... వీటితోపాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.. ముఖ్యంగా కస్తూర్బా విద్యాలయ పాఠశాలలో రహదారి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు పేర్కొన్నారు.. మండలంలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సూచించారు.. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్.. కే జి వి బి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు నాగరాణి.. జిల్లా పిఆర్టియు గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. ఉపాధ్యాయులు సత్య కుమార్ గోపి.. రజిత.. తదితరులు ఉన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జె.శ్రీనివాస్ రావు శనివారం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కోర్టు భవన సముదాయంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కాన్ఫరెన్స్ హాల్ లో మూడు రోజుల పాటు కొనసాగిన కమ్యూనిటీ మీడియేటర్ల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా వారు స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్ తో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ప్రమాదాలకు నిలయంగా మారిన

# పాలెం చెక్ డ్యాం పక్కనే నిర్మించిన రోడ్డు

**అక్షర విజేత, మోర్తాడ్** : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం ధర్మోరా గ్రామాల మధ్య గల పెద్ద వాగు పై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభమయ్యాయి. చెక్ డ్యాం నిర్మాణానికి గత ప్రభుత్వంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోట్లది రూపాయల నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు అయినప్పటికీ చెక్ డాం పనులు, చెక్ డాం కింద పెద్దవాగు లో ఇరు గ్రామాల మధ్యరోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఈ రోడ్డు కూడా మెట్ పల్లి, జగిత్యాల్, అటు నిర్మల్ నుండి నిత్యం రాకపోకలు జరుగుతుంటాయి. కాగా వర్షాకాలంలో వర్షాలు కురిదం వల్ల ఈ రోడ్డు గతంలో కొట్టుకుపోయింది. మళ్లీ రెండవసారి రాకపోకలు నేర్చుకోకుండా రోడ్డు నిర్మాణం చేపట్టారు. చెక్ డాం పనులు నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోవడం, చెక్ డ్యామ్ పక్కనే కింద నిర్మించిన రోడ్డు పనులలో సైతం నాణ్యతతో కూడిన పనులు చేపట్టక పోవడం తో చెక్ డ్యామ్ పనులు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు జరగలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. చెక్ డాం నిర్మాణ పనుల సందర్భంగా స్థానిక ఏఈలు, పర్యవేక్షించకపోవడం, ఏఈలు, ఇతర శాఖ అధికారులు అలా వచ్చి చెక్ డాం పనులను చూసి, వెళ్లేవారు. చెక్ డ్యామ్ పనులను దగ్గరుండి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాల్సిన, బాధ్యత ఏ. ఈ.లపై, సంబంధిత శాఖ అధికారులపై బాధ్యత ఉంది. ఏ.ఈ లు గాని, సంబంధిత ఇతరత్రా శాఖ అధికారులు కాంట్రాక్టర్తో కుమ్మకు కావడం వల్లే, కాంట్రాక్టర్ అందించిన ముడుపులు తీసుకుని చూసి చూడనట్లుగా, వ్యవహరించడం పట్ల చెక్ డాం పనులు పనులు ఇష్టరాజ్యాంగ కొనసాగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ చెక్ డాం పక్కనే నిర్మించిన రోడ్డు ఇటీవల కురుస్తున్న చిరుజల్లుల వర్షాలకు అక్కడక్కడ కొట్టుకపోవడం జరిగిందని, అంతేకాకుండా రోడ్డు కుండా పాకురు పట్టిందని, దీంతో ఈ విషయం తెలియక ద్విచక్ర వాహనదారులు, నాలుగు చక్రాల వాహనదారులు ఈరోజు కూడా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఎందరో ఇప్పటికీ ప్రమాదాలకు గురై ఆస్పత్రుల్లో పొంది, కాళ్లు, నడుము విరిగిపోయి



ఆస్పత్రుల లో చికిత్సలు చేయించుకొని, ఎంతో ఎంతో నష్టపోయామని బాధితులు వాపోతున్నారు. అంతేకాకుండా శనివారం రోజున ధర్మోరా గ్రామం నుండి పెద్ద వాగు గల నిర్మించిన రోడ్డు గుండా డీసీఎం వ్యాన్ లో చిరు వ్యాపారి పాలెం గ్రామం వైపు వస్తుండగా, నీటి ప్రవాన్ని చూసి తిరిగి ధర్మోరా గ్రామం వైపు రివర్స్ చేస్తుండగా, డీసీఎం దాంతో చిరు వ్యాపారం చేసుకునే వారు సైతం చిక్కుకుపోయారు. ఈ విషయం గమనించిన ధర్మోరా గ్రామస్తులు హుటా హుటిన పాలెం పెద్ద వాగు వద్దకు వచ్చి, తాళ్లతో బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా వ్యాంతోపాటు అందులో చిక్కుతున్న చిరు వ్యాపారులు ప్రమాదానికి గురి కాకుండా, వెంటనే జెసిబిని తెప్పించి, జెసిబి సాయంతో డీ.సీ.ఎం.వాహనాన్ని, అందులో ఉన్న డ్రైవర్ చెరువు వ్యాపారులను సైతం ధర్మోరా, పాలెం గ్రామస్తులు కాపాడారు. చిత్తశుద్ధి లేని అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆయా గ్రామాల ప్రజలు చెక్ డాం అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు కూడా వెళ్లకుండా మూసివేయాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా చెక్ డాం నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం, వివిధ శాఖల సంబంధిత అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, ఎందరోప్రమాదాలకు గురయ్యారని, ఇలాంటి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**అక్షర విజేత భద్రాచలం**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాచలం.జిల్లాఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలంలో పట్టణ కమిటీ సమావేశం జరిగింది.నాదెల లీలావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ, సెప్టెంబర్ 12 వ తారీఖున అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా మహాసభలు భద్రాచలంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదం చేయాలని మహిళలందరికీ పిలుపునివ్వడం జరిగింది. మహిళలపై అత్యాచారాలు ,హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి వీటి అన్నిటి మీద మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు.చేస్తున్నప్పటికీ ఈ హత్యలు,అత్యాచారాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఈ మహాసభలో మహిళ చట్టాలపై పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది .మహిళలు పైన జరిగే అగత్యాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని.మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, చట్టాలు అమలు చేసే



దానిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్.జి జీవన్ జ్యోతి,మచ్చా రమ,జి రాధా,ఎం సుబ్బలక్ష్మి, గౌతమి ఏ జే.వి పుణ్యవతి. టౌన్ కమిటీ సభ్యులు కే రమణ, ఎస్కే చోటమ్మ.పి లక్ష్మీకాంత,డి నాగలక్ష్మి ,ఎం లింగమ్మ, గణపతమ్మ,సరోజిని తదితరులుపాల్గొన్నారు,

## రెబెల్లె దళిత కాలనీ ని పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది

**శుభ్రం చేయని మురుగు కాలువలు ఏపుగా పెరిగిన చెట్లు.**

**ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న దళిత కాలనీ ప్రజలు.**

**పై అధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని కోరిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గూడెపు అమరేందర్.**

**అక్షర విజేత దుగ్గొండి** దుగ్గొండి మండలం రేబెల్లె గ్రామ దళిత కాలనీలో పరిశుద్ధ పనులు చేయక దోమలు రాజ్యమేలుతూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఈ విషయాన్ని గ్రామపంచాయతీ సిబ్బందికి పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా మండల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దళిత కాలనీలో పారిశుద్ధ పనులు చేయించి, గుంతలలో మొరాన్ని పోయించి ,మురుగు కాలువలను తీయించి ,రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లను నరికించి, మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ లాంటి వాటిని చల్లించి దళిత కాలనీలో వీధిలైట్లను పెట్టించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్ ఉన్నతాధికారులను కోరారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబారు మరియు పంచాయతీ కార్యదర్శి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దళిత కాలిని నీ దళితులను చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చర్యలు చేపట్టి దళిత కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శివ ప్రధాన కార్యదర్శి రమేష్ కార్యదర్శి దారా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో కాగజ్ నగర్ లో మాస్టర్ ఫ్లాన్...?

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మాస్టర్ ఫ్లాన్ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య శనివారం తెలిపారు. మాస్టర్ ఫ్లాన్ అమలు కోసం గతంలో ఢిల్లీకి చెందిన ఓ బృందం పట్టణంలో సర్వేలు చేసిందన్నారు. సర్వేపై ఢిల్లీ బృందం అందజేసిన నివేదికలను ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు.అధికారుల నుంచి ఆదేశాలు రాగానే మాస్టర్ ఫ్లాన్ అమలు చేస్తామన్నారు.



## మెడికల్ లో పీజీ సిట్ సాధించిన డీఆర్ గుడ్ల వినయ్

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ గ్రామ హస్త్యువులు గుడ్ల దేవయ్య స్వరూప గార్ల కుమారుడు డీఆర్ . గుడ్ల వినయ్ కుమార్,అల్ ఇండియా మెడికల్ పీజీ లో 13000 ర్యాంక్ సాధించి హైదరాబాద్ లోని ప్రముఖ గోవర్మెంట్ హాస్పిటల్స్ సిట్ వస్తాది.

ఈ ఘనత బడంగ్ పేట్ గ్రామంలో ప్రధమ మొదటి వ్యక్తి గా నిలిచారు డీఆర్ వినయ్ కుమార్, మాట్లాడుతూ నా తల్లిదండ్రుల ప్రొత్సహం కుటుంబ సభ్యుల సహకారంతో ఈ స్థాయి కి వచ్చాను నేను మొదట బడం గ్ పేట్ లోని స్వరస్వతి శిశుమందిర్ స్కూల్లో 1 నుంచి 10 వరకు చదువుకున్నాను ఇంటర్మీడియట్ చంపాపేట్ లోని శ్రీ గాయత్రి కాలేజ్ లో పూర్తి చేశాను డిఆర్ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఐపీఎస్, టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ సెక్రటరీ,సూచనతో లాంగ్ టర్మ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులాలో చదివి మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో సిట్ సాధించి ఎంబిబిఎస్ పూర్తి చేశాను డాక్టర్ పట్టా పొందాను ఇప్పుడు ఈ రెండు సంవత్సరాలు ఇష్టంతో కష్టపడి చదివి పీజీ లో ఉత్తీర్ణత అయ్యాను భవిష్యత్ లో ఈ డాక్టర్ వృత్తి లో ప్రజల కు మరీ ముఖ్యంగా పేద ప్రజలకు వైద్య సేవాలు అందిస్తాను నా కుటుంబ సభ్యులు నా పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ స్థాయి కి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది ఈరోజు డాక్టర్ వృత్తి లో అత్యున్నత స్థాయి కి రావాలి అని కోరుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను డిఆర్, గుడ్ల వినయ్ కుమార్



## కాగజ్ నగర్ 'వ్యాధులకు కారణమవుతున్న ఖాళీ స్థలాలు'

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఖాళీ ప్లాట్లు అనారోగ్యాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. గ్రేడ్ 3 మున్సిపాలిటీ అయిన పట్టణంలో 30 వార్డులుఉన్నాయి. సుమారుగా 1,050 వరకూ ఖాళీ ప్లాట్లు ఉంటాయి. వర్షకాలం కావడంతో వాటిలో మురుగు నీరు చేరి, దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. శ్రీరామ్ నగర్, బాలాజీ నగర్, కౌసర్ నగర్, కాపు వాడ, నౌగాం బస్తీ ఏరియాల్లో ఈ సమస్య అధికంగా ఉంది.



## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొ. డా. శివ ప్రసాద్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రొఫేసర్ డాక్టర్ కే.శివ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన అడిషన్ డిఎంఈ ప్రొఫెసర్ డాక్టర్ ఇందిరా గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెసర్ నాగ మోహన్ ఇంచార్జీగా వ్యవహరించారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ లో సైకియాట్రి ప్రొఫేసర్ గా పని చేస్తున్న డాక్టర్ కే.శివ ప్రసాద్ ను నియమించారు. నూతన ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం కేఎల్ఆర్

**మహేశ్వరం నియోజకవర్గంలో ఉక్కుపాదంతో అణిచివేస్తాం**



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని డ్రగ్ కంట్రోల్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీసులు సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి అమ్మే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సైతం ఉన్నతమైన లక్ష్యం పెట్టుకుని మద్యానికి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు కేఎల్ఆర్. సమాజంలో పెరుగుతున్న క్రైమ్ కు కారణం డ్రగ్స్, మద్యమేనన్నారు కిచ్చెన్నగారు. త్వరలో తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని లక్ష్మారెడ్డి అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుల్లో రాణించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కేఎల్ఆర్, ఆకాంక్షించారు.

## ఘనంగా భద్రయ్య జన్మదిన వేడుకలు



**అక్షర విజేత దుగ్గొండి** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనుచరుడు దుగ్గొండి మండల సీనియర్ నాయకులు కాట్ల భద్రయ్య జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆఫీస్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ చాపల బండ మాజీ ఎంపీటీసీ కుమారస్వామి మండల యూత్ ప్రెసిడెంట్ నాగనబోయిన తిరుపతి యాదవ్ మద్దెల ఎల్లస్వామి జట్టబోయిన రాజు గోపన పోయిన రాజు చిలువేరు భారత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు ,



# నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై చర్చా

**-అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం : కలెక్టర్ వెల్లడి**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ధరణి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో చర్చా వేదిక కొనసాగింది. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డితో పాటు న్యాయవాదులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు హాజరై నూతన రెవెన్యూ చట్టంలోని ముసాయిదా అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చర్చా వేదిక ద్వారా వెల్లడైన అందరి అభిప్రాయాలను క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు సైతం తమ దైనందిన విధుల నిర్వహణ సందర్భంగా గమనించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ముసాయిదా చట్టంలోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్



సూర్యనారాయణ, రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ, ప్రభుత్వం రూపొందించిన నూతన ముసాయిదా చట్టాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో చట్టాల అమలు పకడ్బందీగా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చిన్న,సన్నకారు రైతులకు లబ్ది చేకూరేలా, సత్వరమే వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా నూతన చట్టం దోహదపడాలని ఆకాంక్షిస్తూ, ఈ దిశగా అధికారులందరూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తపర్చారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు , రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, ఆయా మండలాల తహసీల్దార్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. భూ సంబంధిత అంశాలతో కూడిన సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసి, ఆర్డీఓలకు అప్పిలేట్ అథారిటీ అధికారం కల్పించాలని కోరారు. చర్చా వేదికకు హాజరైన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులకు, న్యాయవాదులకు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులకు, రైతులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. చర్చా వేదికలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనన్య కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ఇటీవల నగరంలోని ఆనంద్ నగర్ లో మురుగు కాల్వలో పడి చనిపోయిన అనన్య కుటుంబాన్ని శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరామర్శించారు.



సంఘటనకు గల వివరాలు స్థానికులతో, అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన విషాద సంఘటన చాలా బాధాకరమైందని, తను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మునిసిపల్ కమీషనర్, అధికారులకు పలుమార్లు హెచ్చరించడం జరిగిందని అన్నారు. నగరంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్స్, నాలా కబ్జాల సంబంధిత సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించిన ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు జరగకపోవడంపై మండిపడ్డారు. మునిసిపల్ అధికారుల నిర్లక్షనికి నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. నగరంలో ఇప్పటికి కనీసం వీధి ద్విపాల కల్పనలో కూడా మునిసిపల్ శాఖ విఫలమైందని, అధికారులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయాలనీ నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రతేక చొరవ తీసుకొని డ్రైనేజీ, రోడ్స్, వీధిద్విపాల కల్పన వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. అనన్య కుటుంబానికి పదివేల ఆర్థికసహాయం, నిత్యావసర సరుకులు అందించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి 27వ డివిజన్ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, 9వ డివిజన్ కార్పొరేటర్ సాదు సాయి వర్ధన్, బిజెపి నాయకులు ఇల్లేందుల ప్రభాకర్, మఠం పవన్, ఆనంద్, చిరంజీవి, అంబదాస్ రావు, హరీష్, వెంకటరమణ, కోడూరు నాగరాజు, మఠం రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరహి జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన నగర మేయర్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** జిల్లా కేంద్రంలోని వంశీ హొటల్ లో శనివారం హైదరాబాద్, విజయవాడ కు చెందిన ప్రముఖ వజ్ర జువెలరీ ఎగ్జిబిషన్ ను నిజామాబాద్ నగర మేయర్ దండు నీతి కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారహి జువెలర్స్ నిజామాబాద్ నగరంలో వజ్ర జువెలరీ ప్రేమికుల కోసం ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు.



రోజు రోజుకి నిజామాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ కు దీటుగా వస్త్ర వజ్రకరంగా వ్యాపారంలో నిజామాబాద్ అన్నింటిలో ముందు ఉండడం విశేషం అన్నారు. ఆకర్షణీయమైన బంగారు ఆభరణాలు, ఆభరణాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని, నేటి తరానికి నచ్చే విధంగా ఉన్నాయన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వారాహి యాజమాన్యం నిజామాబాద్ నగరంలో ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. అదేవిధంగా అతి త్వరలో కూడా వారాహి జ్యువెలర్స్ షోరూం నిజామాబాద్ లో కూడా ప్రారంభించాలని కోరారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వరహి జూలర్స్ ఎండి సందీప్ మాట్లాడుతూ తమ జ్యువలరీ షాప్ లో పొను కూడా చేసిన ప్రతి ఒక్కరికి ఒక గ్రాముకు 150 రూపాయలు ప్రత్యేక డిస్కౌంట్ను అందిస్తున్నట్లు, ఆఫర్లు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య రక్ష యోగా కేంద్రం నిర్వాహకురాలు ఐశ్వర్య కాలే, వారాహి ట్రాక్టర్ మేనేజర్ అనంతరెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ లాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## కోటగల్లి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈనెల 24న శు క్రవారం నో బ్యాగ్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కృష్ణాష్టమి వేడుకలు జిపిఎస్ కోట గల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆటపాట నృత్యాలతో విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా ఆనందంగా గడిపారు ఇందులో భాగంగా విద్యార్థులు కథలు పొడుపు కథలు నీతి కథలు జంతువులు వాహనాల శబ్దాలను మిమిక్రీ రూపంలో ప్రదర్శించడం అందర్నీ ఆకట్టుకుంది. తర్వాత కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఒక్కొక్కరు పోటీపడి పుట్టిని పగుల కొట్టడానికి పట్టుదలగా పోటీపడ్డారు. విద్యార్థినీలు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, సుజాత, సరిత, మమత, స్రవంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాజా ఎజాజుద్దీన్ ను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలిపించాలి

**మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి**




**అక్షరవిజేత కోదాడ** జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఖాజా ఎజాజుద్దీన్ ని గెలిపించాలిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మండల యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగింది.18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు ఓటు వేసే హక్కు ఉంటుంది అన్నారు. విత్ఐవైసి అనే మొబైల్ యాప్ ద్వారా ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14వ తేదీ వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఒక వ్యక్తి యాప్ ద్వారా6 ఓట్లు వేయాల్సి ఉంటుంది. జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కోదాడకు ఈ అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అన్ని మండలాల కన్నా కోదాడ మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, సీనియర్ నాయకులు మందలపు శేషు, తొండపు సతీష్, పిఎసిఎస్ చైర్మన్ లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం,మాజీ సర్పంచ్ బెంజిమాన్, జబ్బార్,బాజాన్, శరబయ్య, నాగిరెడ్డి, ఈర్ల నరసింహారెడ్డి, నాగ ప్రసాద్, సుభాష్ రెడ్డి, లతీఫ్, కుక్క డప్పు నాగరాజు, బాలకృష్ణ, క్రాంతి కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రెబ్బెన రైతు సహకార సంఘంలో
# అవినీతికి పూర్తి బాధ్యత పాలకవర్గందే

**అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** గోలేటిలో బిజెపి విలేకరుల సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ సోల్లు లక్ష్మి మాట్లాడుతూ రెబ్బెన సహకార సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ నాయకులు పాలకవర్గంలో జరిగిన అవినీతికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని పాలకవర్గం రైతులకు రుణమాఫీ కాకపోవడం లో రైతులు లోన్లు తీసుకొనప్పటికీ వారి పేరు మీద నమోదయ్యాయి అవి ఎవరు తీసుకున్నారు ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతుంది అయినప్పటికీ చనిపోయిన వారి పేరు మీద రెన్యువల్ ఏ విధంగా అవుతున్నాయి లోన్లు డబ్బులు కట్టి నో డ్యూ సర్టిఫికెట్లు తీసుకున్నప్పటికీ మళ్లీ ఎలా అప్పు ఉందని చూసుకోవలసిన బాధ్యత పూర్తి సహకార సంఘం పాలక పక్షముదే రైతులు అయోమయంలో సహకార సంఘం చుట్టూ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతూ రుణాలు మాఫీ కాకపోవడంతో తీవ్ర నష్టానికి రైతులు గురయ్యారు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఒక సీఈఓ ను బాధ్యునిగా చేసి సస్పెండ్ చేశారని పాలకవర్గ చైర్మన్ వైస్ చైర్మన్ ఉన్నత అధికారులను పూర్తి బాధ్యులను చేసి వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది వెంటనే కలెక్టర్ స్పందించి అవినీతికి పాల్పడిన దోషులకు శిక్ష పడేల చూసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి నవీన్ గౌడ్ ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

**సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని**

**ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.**

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన**

**సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య**



**అక్షర విజేత:చిగురుమామిడి:**ఇటీవల ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షాకొండ గ్రామంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారునిగా అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు.దేశంలో మహిళలకు విద్యావకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు, బాల్య వివాహాల రద్దుపై పోరాడిన గొప్ప చరిత్ర ఆమెదని అన్నారు. అలాంటి మహనీయురాలు విగ్రహం పట్ల అమానుషంగా ప్రవర్తించి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మహనీయుల విగ్రహాలను రక్షణ కల్పించాలన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ టీయూఫ్ డిసి పెద్ద పీట-**

**చల్లా నరసింహా రెడ్డి, టీఫ్ ఐ డి సి యూ , చైర్మన్**

**అక్షర విజేత ఇబ్రహీంపట్నం**రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మునిసిపాలిటీ సమావేశం ఏ బి ఆర్ గార్డెన్ లో ఛైర్పర్సన్ మల్రెడ్డి అనురాధ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా , తెలంగాణ పట్టణ ఆర్థిక%డ%మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ టీ యు ఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, మరియు రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామి రెడ్డి,తో కలసి పాల్గొన్నారు. చైర్మన్ నరసింహ రెడ్డి, మాట్లాడుతూ.తను చైర్మన్ గా ఉన్న టీ యూ ఫ్ ఐ డి సి సంస్థ నుండి 25 కోట్ల రూపాయలను తుర్కయంజల్ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించామని సభ దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ముందుకు సాగుతుందని, అందరూ సహకరించి ప్రభుత్వానికి , ప్రజలకు అనుసంధాన కర్తలు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని గుర్తింపు తేవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో హరిత ధనరాజ్ , మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్స్, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బిజెపి కార్యకర్త సైనికునిలా పని చేయాలి

**బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బిజెపి కార్యకర్త సైనికునిలా పని చేయాలని బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నగరంలోని బీజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్మాణంలో భాగంగా సెప్టెంబరు ఒకటి నుంచి 25వ తేదీ వరకు మొదటి విడత సభ్యత్వం నమోదు అక్టోబర్ 1 నుంచి 25 వరకు రెండో విడత సభ్యత్వం నమోదు ప్రారంభం కావడం జరుగుతుందని ఈ సభ్యత్వ నమోదులో పార్టీ కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆగస్టు 26 నుండి 30 వరకు మండలస్థాయి కార్యశాలలు ఆగస్టు 31న పోలింగ్ బూత్ స్థాయి కార్యశాల నిర్వహించాలన్నారు. 8800002024 ఈ నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. దేశంలో అత్యధికంగా సభ్యతాలు ఉన్న పార్టీ బీజేపీ బిజెపి పార్టీ పోలింగ్ బూత్ స్థాయి నుండి మరింత బలపడాలి అంటే సభ్యత్వ నమోదు విజయవంతం ఎంతో కీలకం అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి కచ్చితంగా 200 వరకు సభ్యత్వం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పల్లె గంగారెడ్డి గారు. పెద్దొళ్ళ గంగారెడ్డి. న్యాలం రాజు. పొతన్ కార్ లక్ష్మీనారాయణ. గద్దె భూమన్న. శివరాజ్ కుమార్. మేక సంతోష్. శివప్రసాద్. అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం..

**జాతీయ పోటీలకు వేదికగా కరీంనగర్**

**ఛాంపియన్లుగా తిరిగి రావాలి..**

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**

**అట్టహాసంగా జిల్లాస్థాయి యోగా పోటీలు**



**కరీంనగర్** మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయలేదో, ఏమి చేయాలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు, ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. కారాగారంలో ఉండే ఖైదీలలో సైతం యోగాతో మానసిక పరివర్తన కలుగుతుందని చెప్పారు. కేవలం క్రీడలనే సహ పాఠ్యాంశాలని ప్రధానంగా ఏర్పడిన కరీంనగర్ ప్రాంతీయ పాఠశాలలో 2006 నుండి ఇప్పటివరకు ఒక్క విద్యార్థి ఫెయిల్ కాలేదన్నారు. యోగ ఒక కరికులంగా భావించాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు, కండరాలు ఉన్నాయా, రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో సైతం మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి యోగా పోటీల వేదికగా కరీంనగర్ నిలవాలన్నారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా ఛాంపియన్ గా నిలిచిన గొప్ప చరిత్ర ఉందన్నారు. ఆస్ఫూర్తిని 20 ఏళ్లుగా క్రీడాకారులు కొనసాగించేలా విశేషంగా కృషి చేస్తున్న ఘనత అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డిది అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైతే జాతీయ స్థాయి పోటీలను కరీంనగర్లో నిర్వహించుకుందామని తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. రమేష్ రెడ్డి, డి ఈ ఓ కార్యాలయం సూపరిండెంట్ ఎం నరసింహస్వామి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్, యోగా కోచ్ లు సంపత్ కుమార్ కిష్టయ్య రామకృష్ణ మల్లేశ్వరి అశోక్ కోటేశ్వరరావు ప్రవీణ స్వరూప చారి వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ నర్సయ్య పి శ్రీనివాస్ సత్యానంద్ సూర్య ప్రకాష్ స్నేహలత హరి ప్రసాద్ సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఇంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలను ఇలా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

# కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న సంజయ్ రాయ్

**కోల్ కత్తా, ఆగస్టు 24,** కోల్‌కతా కేసు నిందితుడు సంజయ్ రాయ్ కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్నాడు. తనకేమీ తెలియదని, అమాయకుడినని జడ్జ్ ముందు ఏడ్చాడు. 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు అనుమతినిచ్చే ముందు ఇలా ఎమోషనల్ అయ్యాడు సంజయ్ రాయ్. ఇప్పటికే లై డిటెక్టర్ టెస్ట్ చేసేందుకు కోర్టు అంగీకరించింది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే...ఇప్పుడు ఉన్నట్టుండి నిందితుడు కన్నీళ్లు పెట్టుకోవడం కీలకంగా మారింది. పైగా తనను ఎవరో ఇరికించారని చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ చేసింది. లై డిటెక్టర్ టెస్ట్ తరవాత తాను నిర్దోషి అని అందరికీ తెలుస్తుందని అన్నాడు. లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగానే ఉన్నానని చెప్పాడు."నేనే నేరమూ చేయలేదు. నన్ను కావాలనే ఇందులో ఇరికించారు. నేను నిర్దోషిని. ఈ లై డిటెక్టర్ టెస్ట్ తరవాతే ఇదే తేలుతుందన్న నమ్మకముంది"

– సంజయ్ రాయ్, నిందితుడు

అంతకు ముందు సంజయ్ రాయ్ లాయర్ కబితా సర్కార్ అతనికి పాలిగ్రాఫ్ టెస్ట్ గురించి అంతా వివరించారు. కోర్టులో జడ్జ్ అడిగిన సమయంలో తాను ఈ పరీక్షకు సిద్ధంగానే ఉన్నానని, తాను నిర్దోషినని రుజువవుతుందని అన్నాడు. అయితే..అంతకు ముందు సీబీఐతో పాటు సిట్ అధికారులు సంజయ్ రాయ్‌ని విచారించారు. ఆ సమయంలో నేరాన్ని అంగీకరించాడు. ఆ రోజు తాను ఏం చేశాడో పూసగుచ్చినట్టుగా అంతా వివరించాడు. పైగా సీసీ కెమెరాలో సంజయ్ రాయ్ కనిపించడం, అక్కడే అతని బ్లూటూత్ డివైజ్ దొరకడం లాంటి ఆధారాలు మరింత బలం చేకూర్చాయి. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి నిందితుడు తానేమీ చేయలేదని కన్నీళ్లు పెట్టుకున్నాడు.

### శ్రీవారి దర్శనానికి వెళ్తుండగా

# అకస్మాత్తుగా కుప్పకూలిన వరుడు

**తిరుమల, ఆగస్టు 24,** ఎన్నో ఆశలు.. ఎన్నో ఆకాంక్షలతో పెళ్లి చేసుకున్నారు.. పెద్దల సమక్షంలో వివాహం ఘనంగా జరిగింది.. 15 రోజులే అయింది.. దీంతో నవ వధూవరులిద్దరూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు తిరుమలకు చేరుకున్నారు. ఇద్దరూ కలిసి స్వామి వారికి దర్శించుకునేందుకు మెట్ల మార్గంలో కలినడకన బయలుదేరారు.. ఇంతలోనే తీవ్ర విషాదం జరిగింది.. శ్రీవారి దర్శనానికి వెళుతూ నవ వరుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. అలిపిరి మెట్లదారిలో వెళుతుండగా గుండెపోటుతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. వారికి పెళ్లై 15 రోజులే అయ్యింది. కొత్త ఆశలతో నూతన జీవితంలో అడుగుపెట్టారు. ఈ క్రమంలోనే శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమలకు చేరుకున్నారు. కాలినడకన వెంకటేశుని దర్శనం కోసం దంపతులిద్దరూ కుటుంబ సభ్యులతో కలిసి మెట్ల మార్గంలో వెళ్తుండగా తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నవ వరుడు ఒక్కసారిగా కుప్పకూలాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీన్ అనే వ్యక్తి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. అతనికి 15 రోజుల క్రితం వివాహం జరిగింది. అనంతరం నవీన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి వచ్చారు. శుక్రవారం కాలినడకన అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు బయలుదేరారు. ఈ క్రమంలోనే 2,350 మెట్టు వద్దకు రాగానే నవీన్ అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. గమనించిన కుటుంబ సభ్యులు భద్రతా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు నవీన్‌ను అంబులెన్సులో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అయితే, నవీన్ అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. దీనిపై తిరుమల టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నవీన్‌ది తమిళనాడులోని తిరుత్తణి ప్రాంతం. ఉద్యోగ రీత్యా ఆయన బెంగుళూరులో స్థిరపడ్డారు

# శ్రీకృష్ణుడు ప్రపంచానికి మార్గదర్శి



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థిని, విద్యార్థులు గోపిక వేషధారణలతో అలరించి ఉట్టి కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు భగవద్గీతలో అర్జునుడికి మార్గదర్శకంగా ఉపదేశించిన మాటలలో కొన్ని అయినా కర్మ నిర్వహణ ధర్మం జ్ఞానం మొదలైన విషయాల గురించి చెప్తూ మనం కూడా అదే మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగారావు , చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లీటర్ గ్లామర్ స్కూల్ ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత పెబ్బేర్** పట్టణంలోని లిటిల్ స్కాలర్ గ్రామర్ స్కూల్ శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో వీక్షకులను విశేషంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం,కోలాటంతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి ,వెంకటేష్ క్లాస్ టీచర్ బాలస్వామి మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని, ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బ్యాచ్ ఇంచార్జ్పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethateluguDaily@gmail.com